ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 10.02.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పోషకాహారం, సరిపడినంత నిద్రతోనే విద్యార్థులు పరీక్షల్లో ఒత్తిడిని అధిగమిస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరీక్షా పే చర్చ కార్యక్రమంలో అన్నారు.
2. ఈ నెల 27న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరగనున్న ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ఈ రోజుతో ముగియనుంది.
3. రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు ఏర్పాటు చేసిన కమీషన్ ఈ రోజు ప్రభుత్వానికి నివేదికను అందజేయనుంది.
4. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు జనాభా లెక్కలు సమర్పించి బిసి సమాజానికి అన్యాయం చేశారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు.

.........................................

**పరీక్షా పే చర్చ**

ప్రధానమంత్రి పరీక్ష పే చర్చ ఎనిమిదో సంచికలో ప్రధాని నరేంద్రమోదీ ఈరోజు విద్యార్థులతో ముచ్చటించారు. కొత్త ఢిల్లీలోని భారత్ హంటంపలో ఈ కార్యక్రమం జరిగింది. పరీక్షల సమయంలో విద్యార్థులలో మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ప్రతి సంవత్సరం ప్రధానమంత్రి పరీక్ష పే చర్చ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ రోజు జరిగిన పరీక్ష పే చర్చా కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తృణ ధాన్యాలు, కూరగాయల ప్రాముఖ్యతను వివరించారు. పోషకాహారం, నిద్ర ఆధారంగానే విద్యార్థులు పరీక్షల్లో ఒత్తిడిని అధిగమిస్తారని అన్నారు. నిద్ర ఆశ్యకత గురించి వైద్య శాస్త్రం స్పష్టం చేస్తోందని అన్నారు. ఉదయం పూట సూర్య రశ్మిలో విద్యార్థులు సమయం గడపాలని ప్రధానమంత్రి కోరారు.

**బైట్ -1**

**NSD**

**పరీక్షాపే చర్చ యాడ్**

పరీక్ష పే చర్చ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన సూచనలు, సలహాలు తమకు ఉపయోగపడతాయని ఖమ్మం జిల్లాలోని కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు తెలిపారు.

బైట్

PTC, khammam

**ఎమ్మెల్సీ ఎన్నికలు**

రాష్ట్రంలో ఒక పట్టభద్ర, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ దాఖలు గడువు నేటితో ముగియనుంది. కరీంనగర్- నిజామాద్-ఆదిలాబాద్-మెదక్ జిల్లాల్లో ఒక పట్టభద్ర స్థానానికి, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి, నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ రోజు గడువు ముగియనుండటంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు సమర్పించనున్నారు. ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉంది. ఈ నెల 13 వరకు నామినేషన్ల ఉపసంహారణకు గడువు ఉంది. ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

డెస్క్

**ఎమ్మెల్సీ ఎన్నికలు - యాడ్**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఈ రోజు నామినేషన్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. నామినేషన్ కార్యక్రమంలో నాలుగు జిల్లాల ఇంచార్జి మంత్రులు, ఉమ్మడి జిల్లాకు సంబంధించిన మంత్రులు సైతం పాల్గొన్నారు

పీటీసీ, కరీంనగర్, పీఎస్

**రాత్రి బస**

అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కరీంనగర్లోని ముకరంపురలో ఉన్న సమీకృత సంక్షేమ బాలుర గృహ సముదాయంలో ఆదివారం రాత్రి బస చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార పట్టిక, వంటశాల, భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. నూతన ఆహార పట్టిక ప్రకారం భోజనం తయారు చేసేందుకు నాణ్యమైన వస్తువులను వినియోగించాలని సూచించారు. భోజనశాల, వంటగది పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం బాలుర వసతిగృహంలో విద్యార్థులతో కలిసి హాస్టల్లోనే నిద్రించారు.

పీటీసీ, కరీంనగర్

**ప్రయాగరాజ్**

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో ఈ రోజు రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి పుణ్యస్నానమాచరించారు. త్రివేణీ సంగమం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బడే హనుమాన్ దేవాలయాన్ని సందర్శించుకొని మొక్కులు సమర్పించుకున్నారు. మంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉన్నారు.

పీ టీ సీ యాదాద్రి భువనగిరి

**నక్షా ప్రాజెక్టు**

కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో భూముల రికార్డుల ఆధునీకీకరణ కోసం ప్రారంభించిన డిజిటల్ ఇండియా భూరికార్డుల ఆధునీకకరణ దిశగా చేపట్టిన నక్షా పైలట్ ప్రాజెక్టును చేపట్టేందుకు రాష్ట్రంలో పది పట్టణాలు ఎంపికయ్యాయి. ఇప్పటివరకు ఎలాంటి పట్టణ ప్రణాళిక లేని పట్టణాలను ఎంపిక చేసి నక్షా పథకంలో భాగంగా సర్వే చేస్తారు. దీని ద్వారా పట్టణంలోని భవన నిర్మాణ స్థలాలు, ఖాళీ భూములను రీ సర్వే చేస్తారు. దీని ఆధారంగా సర్వే మ్యాపులు, యాజమాన్య రికార్డుల వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరుస్తారు. జగిత్యాలలో

చేపట్టనున్న నక్షా భూ రికార్డుల డిజిటలీకరణ గురించి ప్రాజెక్టు నోడల్ అధికారి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆకాశవాణి తో మాట్లాడుతూ...

**సౌండ్ బైట్**

వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట లో ఈ రోజు నక్ష పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే కొనసాగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, పరకాల,తొర్రూరు పట్టణాలను కూడా రెండవ దశలో సర్వే చేయనున్నారు.

పీటీసీ జగిత్యాల, వరంగల్

**బీసీ కమిషన్**

రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిషన్ తన నివేదికను ఈ రోజు ప్రభుత్వానికి అందజేయనుంది. ఈ నివేదికపై బీసీ సంక్షేమ శాఖ నోట్ ఫైల్ సిద్ధం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతి తీసుకుంటుంది. అనంతరం రాష్ట్ర మంత్రి వర్గంకి సమాచారం అందించి రిజర్వేషన్లను ఖరారు చేయనుంది. బీసీల రిజర్వేషన్ల అంశంలో హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ధర్మాసనం చేసిన సూచన మేరకు బీసీ కమిషన్ ఏర్పాటుచేశారు. గత మూడు నెలలుగా అన్ని జిల్లాల్లోనూ పర్యటించిన కమిషన్ ప్రజలు, బీసీ సంఘాలు, మేధావుల నుంచి విజ్ఞాపనలు స్వీకరించింది. వీటితో పాటుగా ఇటీవలే చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా గ్రామాల వారీగా జనాభా లెక్కల వివరాలను బీసీ కమిషన్ పరిగణనలోకి తీసుకొని నివేదికను సిద్ధం చేసింది.

డెస్క్

**చిలుకూరు బాలాజీ**

హైదరాబాద్ లోని చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై జరిగిన దాడి ఘటనపై ప్రముఖులు స్పందించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రంగరాజన్ను ఫోన్లో పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకుని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు డిమాండ్ చేశారు. ఈ ఘటనకు

సంబంధించిన వీడియోలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాగా ఈ రోజు రంగరాజన్ ను తారకరామారావు పరామర్శించారు. తనపై రామరాజ్యం సైన్యానికి సంబంధించిన వీరరాఘవరెడ్డితో పాటు మరికొందరు దాడి చేశారని శనివారం సౌందరరాజన్ మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.

డెస్క్

**టీపీసీసీ అధ్యక్షుడు**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ ప్రజలను పట్టించుకోకుండా స్థానిక ఎమ్మెల్యే, ప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖరరావు ఫాంహౌస్‌లో సేద తీరుతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గజ్వేల్ నియోజకవర్గం రిమ్మనగూడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ రోజు మాట్లాడారు. ఫాం హౌస్ కే పరిమితమైనమాజీ ముఖ్యమంత్రి కి ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించేందుకు బిఆర్ఎస్- బీజేపీ పార్టీలు రహస్య ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొన్నారు.

పీఎన్

**కవిత**

తెలంగాణ ఉద్యమం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలని శాసనమండలి సభ్యురాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జగిత్యాల జిల్లాలో పార్టీ కార్యాలయంలో ఈ రోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 లోనే 52 శాతం బీసీ జనాభా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు జనాభా లెక్కలు సమర్పించి బీసీ సమాజానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఏ కులంలో

ఎంత జనాభా ఉన్నారో ముఖ్యమంత్రి లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమే అవుతుందని అన్నారు. బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి వెంటనే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. .....పీటీసీ జగిత్యాల

**జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఈ రోజు మొదలైంది. ఈ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పోటీ చేసే కార్పొరేటర్లు మరో ఇద్దరు కార్పొరేటర్ల మద్దతుతో నామినేషన్ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ